




ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం

స్మార్ట్ ఎడిషన్
EVENING 6 PM

సంపుటి (Volume): 1 + సంచిక (Issue): 214 + Published From: నంద్యాల (Nandyal) + పేజీలు 2 +https:www.prajarepublic.com + వెల - 1/- సోమవారం 10 మార్చి 2025


RNI No: APTEL/2023/87888 Andhrapradesh, Telangana, Kurnool, Vijayawada, Vishakapatnam, Tirupati, Ananthapuram, Rajamahedravaram, Guntur, Nellore, Srikakulam, Thadepallegudem, Kadapa, Ongole


# పెట్రోల్ బంకుల్లో ఘరానా మోసం

## లక్షల రూపాయులు నిలువు దోపిడి

### వాహనదారులను నిలువున ముంచేస్తున్నారు

### పట్ట నట్టు వ్యవహరిస్తున్న అధికారులు



పి.నజీర్ అహమ్మద్ కర్నూలు బ్యూరో

మార్చి 10, ( రిపబ్లిక్ న్యూస్): ఉమ్మడి కర్నూలు, నంద్యాల జిల్లాల పరిధిలోని పెట్రోల్ బంకుల్లో యాజమాన్యం వినియోగదారులను ఘరానా మోసం చేస్తున్నారు అన్న విమర్శలు సర్వత్ర వ్యక్తమవుతున్నాయి. వాహన దారులను వాళ్ళ కళ్ళ ఎదుట మోసం చేస్తూ లక్షల రూపాయలు దోపిడీ చేస్తున్నారు. అయినప్పటికీ విజిలెన్స్ అధికారులు, తూనికలు కొలతల శాఖ అధికారులు పట్టీనట్లు వివరిస్తున్నారు. అడప దడప దాడులు చేస్తూ కాలర్ ఎగరేసుకుంటూ ఉన్నారు. మీరు పెట్రోల్ బంక్‌లో పెట్రోల్, డీజిల్ కొట్టిస్తున్నారా పెట్రోల్ బంక్‌లో మిమల్ని నిలువునా ముంచేస్తున్నారు జర జాగ్రత్త అంటూ మేధావి వర్గం చెబుతున్నారు. నిత్య జీవితంలో 80 శాతం మందికి పెట్రోల్ ఎంతో అవసరమైంది. సగటుగా ప్రతి ఒక్కరికి ఒక వాహనం ఉంటుంది. ద్విచక్ర వాహనాలు, ఆటోలు, కార్లు, ట్రాలీలు, లారీలు కలిపి కర్నూలు నంద్యాల ఉమ్మడి జిల్లాలో వేలాది వాహనాలు ఉన్నాయి. ఒక లీటర్ పెట్రోల్ డీజిల్ కు 100 ఎంఎల్ తగ్గిస్తారు మరి ఇదంతా ఎవరు తెలుసుకుంటున్నారు. ప్రతిరోజు వేల లీటర్ల పెట్రోల్ విక్రయం జరుగుతుంది. ఈ లెక్కల ప్రకారం ఎంత దోపిడి చేస్తున్నారు అని అర్థమవుతుంది.


### కళ్ళ ఎదుటే మోసం చేస్తున్నారు

చాలా పెట్రోల్ బంకుల్లో వినియోగదారుల కళ్ళ ఎదుటే మోసం చేస్తున్నారు. వాహనం లో కొట్టిస్తున్న పెట్రోల్‌లో మోసం జరుగుతున్నా వినియోగదారులకు తెలియడం లేదు. లీటరు పెట్రోల్‌కు ఎంత తక్కువ వస్తుంది. బాటిల్‌లో కొట్టించినప్పుడు, వాహనాల్లో కొట్టించినప్పుడు జరుగుతున్న తేడాను గమనిస్తున్నారా అంటే అది కూడా వాహనదారులు తెలుసుకోలేకపోతున్నారు. అసలు పెట్రోల్ బంకుల్లో ఎలాంటి మోసం జరుగుతోంది. మీ వాహనంలో పెట్రోల్, డీజిల్ పోయించుకునేందుకు పెట్రోల్ అవుట్‌లెట్‌కు వెళ _న్నారా ఒక లీటరు పెట్రోల్ పోయమని అడుగుతున్నారా వెంటనే పెట్రోల్ పోసే వ్యక్తి జీరో చూసుకోమని మరీమరీ చెబుతాడు. పెట్రోల్లు మీటర్ చూసి.. ఒకే చెప్పగానే రీడింగ్ మొదలవుతుంది. లీటర్ పెట్రోల్ రీడింగ్‌లో చూపించగానే పెట్రోల్ గన్ మీ ట్యాంకర్ నుంచి తీసేస్తారు. లీటర్ పెట్రోల్ పోయించాము కదా.. ఇక హ్యాపీగా తిరిగేయొచ్చనుకుంటే మీరు మోసపోయినట్లే.. లీటరు పెట్రోల్ కొట్టించుకుంటే 1000 ఎంఎల్ వచ్చినట్లు రీడింగ్ మీటర్ లో కనపడొచ్చు.. కానీ ఒక లీటర్‌కు 100 ఎంఎల్ పెట్రోల్, డీజిల్ తగ్గేలా కొన్ని పెట్రోల్ అవుట్‌లెట్స్‌లో ట్యాంపరింగ్ చేస్తున్నారట. కర్నూలు, నంద్యాల జిల్లాలో పెట్రోల్ అవుట్‌లెట్స్‌లో అధికారులు తనిఖీలు చేయాలి. పెట్రోల్, డీజిల్‌లో ట్యాంపరింగ్‌కు పాల్పడుతున్నట్లు గుర్తించాలి. పెట్రోల్ బంకుల్లో ట్యాంపరింగ్ వార్తలు గతంలోనూ వచ్చాయి. మరోవైపు పెట్రోల్‌లో కల్తీ చేస్తున్నారనే వార్తలు వచ్చాయి. ఇటీవల కాలంలో సాంకేతికత పెరగడంతో ట్యాంపరింగ్ ద్వారా మోసాలకు పాల్పడుతున్న ఘటనలు ఎక్కువుగా జరుగుతున్నాయి. పెట్రోల్ బంకుల్లో ట్యాంపరింగ్ ఎలా జరుగుతుందో తెలుసుకుందాం తెలుసుకోవాల్సిన విషయం.



### చిప్‌లు మార్చి

టెక్నాలజీ పెరిగిన తర్వాత మోసాలు పెరుగుతున్నాయి. పెట్రోల్ బంకుల్లో కొంత మంది ఒక లీటర్ పెట్రోల్‌కు 60 నంచి 100 ఎంఎల్ రీడింగ్ ఎక్కువ వచ్చేలా డిస్పెన్సర్ చిప్‌లను రీ ప్రోగ్రామింగ్ చేస్తున్నారు. అంటే ఒక లీటరు పెట్రోల్ కొట్టమంటే రీడింగ్‌లో ఒక లీటరు కొట్టినట్లు చూపిస్తుంది. మన వాహనంలో మాత్రం 60 నుంచి 100 ఎంఎల్ తక్కువ పడుతుంది. అంటే 900 నుంచి 940 ఎంఎల్ మాత్రమే పడుతుంది. సాధారణంగా మీటర్ రీడింగ్ కరెక్ట్‌గా ఉండటంతో ఈ మోసాన్ని వాహనదారులు గుర్తించలేరు. ఉమ్మడి జిల్లాలో మెట్రాలజీ అధికారుల ఇలాంటి మోసాలు పసిగట్ట లేక పోతున్నారు. విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్, లీగల్ మెట్రాలజీ అధికారులు సంయుక్తంగా ఉమ్మడి జిల్లలోని అన్ని పెట్రోల్ బంకుల్లో తనిఖీలు చేయాల్సిన అవసరం ఉంది. ఈ దాడుల్లో పెట్రోల్ బంకుల్లో జరుగుతున్న మోసం బయట పడే అవకాశాలు ఉన్నాయి. కొన్ని పెట్రోల్ బంకుల్లో పెట్రోల్ కొట్టే గన్‌కు డూప్లికేట్ చిప్ అమర్చి వినియోగదారులకు తక్కువ పెట్రోల్ పోస్తున్నట్లు అధికారులు



### డియూ చిప్ ట్యాంపరింగ్

పెట్రల్ బంకుల్లోని డిస్పెన్సరింగ్ యూనిట్ (డీయూ) చిప్ ట్యాంపరింగ్ ద్వారా మోసాలకు పాల్పడుతున్నారు. 2023 సంవత్సరం కంటే ముందు తయారైన డీయూ యూనిట్ ఓపెన చేయాలంటే ఓటీపీ అవసరం లేదు. 2023 సంవత్సరం తర్వాత తయారైన డీయూ యూనిట్ ఓపెన్ చేయాలంటే 22 అంకెలు కలిగిన ఓటీపీ వస్తుంది. 11 అంకెలు డీలర్‌కు, మరో 11 అంకలు కంపెనీ టెక్నీషియన్‌కు వస్తుంది. మొత్తం 22 అంకెలు ఎంటర్ చేస్తేనే మెషిన్ ఓపెన్ అవుతుంది. ప్రతి కంపెనీకి జిల్లాకు ఒకరు లేదా ఇద్దరు టెక్నీషియన్లు ఉంటారు. దీంతో టెక్నిషియన్లతో జతకట్టి పెట్రోల్ బంకు యజమానులు మెసాలకు పాల్పడుతున్నట్లు తెలుస్తోంది. సాధారణంగా వినియోదారులు ఎవరైనా బాటిల్స్‌లో పెట్రోల్ పోయాలని అడిగినప్పుడు డీయూ 2 ఆన్, ఆఫ్ రిమోట్ ద్వారా పనిచేసే మెకానిజం ద్వారా కంట్రోల్ చేసి సరైన కొలతతో బాటిల్స్‌ల పెట్రోల్ కొడతారు. వాహనాలు వచ్చినప్పుడు. మాత్రం తక్కువ మొత్తంలో పెట్రోల్ పోస్తుంటారు. చిప్ ట్యాంపరింగ్ ద్వారా పెట్రోల్ బంకుల్లో జరుగుతున్న మోసాలపై వినియోగదారులు అప్రమత్తంగా ఉ ఒడకపోతేమాత్రం రోజూ మోసపోతూనే ఉంటారు.

## జాతీయ విద్యా విధానంపై ఆందోళన..

# లోక్సభలో డీఎంకే వర్సెస్ భాజపా

నూతన విద్యా విధానం అంశాన్ని లేవనెత్తిన డీఎంకే లోక్సభలో నిరసన వ్యక్తంచేసింది.

దీంతో సభలో గందరగోళ వాతావరణం నెలకొంది.


దిల్లీ, మార్చి 10, (రిపబ్లిక్ న్యూస్): కేంద్రప్రభుత్వం తీసుకొచ్చిన జాతీయ విద్యా విధానాన్ని తమిళనాడు అధికార పార్టీ డీఎంకే వ్యతిరేకిస్తున్న సంగతి తెలిసిందే. తాజాగా ఈ అంశాన్ని లోక్సభలో డీఎంకే ఎంపీలు లేవనెత్తడంతో గందరగోళ వాతావరణం నెలకొంది. ఎంపీల చర్యపై స్పందించిన కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ మండిపడ్డారు. దీంతో స్పీకర్ ఓం బిర్లా సభను వాయిదా వేసి.. తిరిగి ప్రారంభించారు.

కొత్త విద్యా విధానాన్ని తమిళనాడులో అమలుచేయడంపై డీఎంకే ఎంపీలు నిరసిస్తూ వెల్ వైపు వెళ్లడంతో కేంద్రమంత్రి ఆగ్రహం వ్యక్తంచేశారు. జాతీయ విద్యావిధానంపై చేసిన ఆరోపణలను ఆయన తిప్పికొట్టారు. “విద్యార్థుల భవిష్యత్తుతో డీఎంకే చెలగాటమాడుతోంది. వారంతా నిజాయతీ లేనివారు. విద్యార్థులకు బంగారు భవిష్యత్తు ఇచ్చేందుకు డీఎంకే సిద్ధంగా లేదు. భాష పరమైన వివాదాలు సృష్టించడమే వారు పనిగా పెట్టుకున్నట్లున్నారు. రాజకీయాలు చేస్తున్నారు. వారి చర్యలు ప్రజాస్వామ్య వ్యతిరేకం” అని ఆరోపించారు.



### ఓటరు జాబితాపై చర్చ జరగాలి: రాహుల్

ఈక్రమంలోనే స్పీకర్ సభను వాయిదా వేసి తిరిగి ప్రారంభించారు. ప్రధాన్ వ్యాఖ్యలపై డీఎంకే నిరసన వ్యక్తంచేసింది. అనంతరం ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మాట్లాడారు. ఓటరు జాబితాలో అవకతవకలు జరిగాయన్న అంశాన్ని ఆయన లేవనెత్తారు. దీనిపై దేశవ్యాప్తంగా ఆందోళనలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. “ఓటరు జాబితాపై దేశవ్యాప్తంగా ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఈ జాబితాపై చర్చలు జరగాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి” అని కాంగ్రెస్ అగ్రనేత పేర్కొన్నారు.



# వర్మకు చెక్ పెట్టాల్సిన అవసరం ఏముంది?

## :మంత్రి నాదెండ్ల మనోహర్

పిఠాపురం డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అడ్డా అని మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు.




అమరావతి, మార్చి 10, (రిపబ్లిక్ న్యూస్): పిఠాపురం డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అడ్డా అని మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థుల అంశంపై ఆయన స్పందించారు. అమరావతిలో మీడియాతో ఆయన మాట్లాడారు. “పిఠాపురం మాజీ ఎమ్మెల్యే వర్మ సీనియర్ నేత. ఆయన అంశం తెదేపా అంతర్గత వ్యవహారం. వర్మకు చెక్ పెట్టాల్సిన అవసరం ఏముంది? ఈనెల 14న సాయంత్రం 4 గంటలకు పిఠాపురం మండలం చిత్రాడలో జనసేన ఆవిర్భావ సభ నిర్వహిస్తాం. పిఠాపురం ప్రజలకు కృతజ్ఞత చెప్పేందుకే దీన్ని ఏర్పాటు చేశాం. సభ పూర్త-య్యాక పారిశుద్ధ్య బాధ్యత కూడా మేం తీసుకుంటాం. పర్యావరణం గురించి ఏ పార్టీ ఇంతలా ఆలోచించదు” అని నాదెండ్ల మనోహర్ అన్నారు.

## ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ..

# నామినేషన్లు దాఖలు చేసిన తెదేపా అభ్యర్థులు

ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థులుగా తెదేపా నేతలు బీటీ నాయుడు, బీద రవిచంద్రయాదవ్, కావలి గ్రీష్మ నామినేషన్లు దాఖలు చేశారు.

అమరావతి, మార్చి 10, (రిపబ్లిక్ న్యూస్): ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థులుగా తెదేపా నేతలు బీటీ నాయుడు, బీద రవిచంద్రయాదవ్, కావలి గ్రీష్మ నామినేషన్లు దాఖలు చేశారు. అసెంబ్లీ ఆవరణలో రిటర్నింగ్ అధికారికి వీరు నామినేషన్ పత్రాలు సమర్పించారు. ఈ దఫాలో మొత్తం ఐదు ఎమ్మెల్సీ స్థానాలు ఖాళీ అవుతుండగా, ఎమ్మెల్యేల సంఖ్యాబలం దృష్ట్యా ఎన్డీయేకు అన్ని స్థానాలూ గెలుచుకునే అవకాశముంది. వెనుకబడిన వర్గాలకు చెందిన బీటీ నాయుడు, బీద రవిచంద్రయాదవ్.. ఎస్సీ సామాజికవర్గం కావలి గ్రీష్మకు తెదేపా అవకాశం కల్పించింది. జనసేన నుంచి నాగబాబు, భాజపా తరపున సోము వీర్రాజు అభ్యర్థిత్వాలు ఖరారైన విషయం తెలిసిందే. ఇప్పటికే నాగబాబు నామినేషన్ దాఖలు చేశారు.



# అతిథులూ.. ఆ రెండు బహుమతులు తీసుకురావద్దు: తేజస్వీ సూర్య

తమ రిసెప్షను హాజరయ్యే అతిథులు పువ్వులు, డ్రై ఫ్రూట్స్ తీసుకురావొద్దని ఎంపీ తేజస్వీ సూర్య విజ్ఞప్తి చేసినట్లు తెలుస్తోంది.

బెంగళూరు, మార్చి 10, (రిపబ్లిక్ న్యూస్): దేశంలోనే అత్యంత పిన్న వయసు ఎంపీలలో ఒకరిగా గుర్తింపుపొందిన తేజస్వి సూర్య చెన్నైకు చెందిన ప్రముఖ గాయని, శాస్త్రీయ సంగీతం, భరతనాట్య కళాకారిణి అయిన శివశ్రీ స్కంద ప్రసాద్ను వివాహం చేసుకున్న విషయం తెలిసిందే. వీరి రిసెప్షన్ బెంగళూరులో ఆదివారం ఘనంగా జరిగింది. అయితే రిసెప్షన్కు వచ్చిన అతిథులకు తేజస్వి సూర్య ఓ విజ్ఞప్తి చేసినట్లు తెలుస్తోంది.

తమ వివాహ సమయంలో అతిథులు పెద్ద మొత్తంలో పూలు, బొకేలను బహుమతులుగా తీసుకువచ్చారని.. అయితే పెళ్లి తర్వాత 24 గంటల్లోపు వాటిలో 85 శాతం పుష్పాలను పారవేయాల్సి వచ్చిందని తేజస్వి పేర్కొన్నారు. ప్రతి ఏడాది వివాహాల సమయంలో దాదాపు 3,00,000 కిలోల డ్రై ఫ్రూట్స్ మిగిలిపోతున్నాయని.. వాటిపై రూ.315 కోట్లు ఖర్చు చేస్తున్నారని ఓ సర్వేలో తేలినట్లు వివరించారు. కాబట్టి వృథా ఖర్చులను నివారించడానికి తమ రిసెప్షన్కు వచ్చే అతిథులు బొకేలు, డ్రై ఫ్రూట్స్ తీసుకురావద్దని విజ్ఞప్తి చేశారు. ఈ వేడుకకు హారజయ్యే వృద్ధులు, దివ్యాంగుల సౌకర్యార్థం పలు ప్రత్యేక ఏర్పాట్లు




కూడా చేసినట్లు తెలిపారు. ఎంపీ తేజస్వీ సూర్య గురువారం గాయని శివశ్రీ స్కందప్రసాద్ వివాహ బంధంతో ఒక్కటయ్యారు. బెంగళూరులో జరిగిన వీరి వివాహానికి కేంద్రమంత్రులు అర్జున్ రామ్ మేఘవాల్, వి. సోమన్న, భాజపా నేతలు అన్నామలై, అమిత్ మాలవీయ, బీవై విజయేంద్ర తదితరులు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు.

printed and published by B.Nagendra on behaly of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: B.NAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com

## చరిత్రలో నేటి ప్రత్యేకత

- **1966:** భారత కేంద్ర పారిశ్రామిక భద్రతా దళ దినోత్సవం.
- **1876:** టెలిఫోనును కనిపెట్టిన అలెగ్జాండర్ గ్రాహంబెల్ దానిని మొదటిసారిగా ఉపయోగిస్తూ, పక్కగదిలోని వాట్సన్‌తో మాట్లాడాడు.
- **1896:** రంగస్థల నటుడు నిడుముక్కల సుబ్బారావు జననం (మ.1968).
- **1913:** బానిసత్వానికి వ్యతిరేకంగా పోరాడిన ఆఫ్రో అమెరికన్ హేరియట్ టబ్‌మన్ మరణం (జ.1820).
- **1928:** పాతకాలపు తెలుగు సినిమా గాయనీమణి స్వర్ణలత జననం (మ.1997).
- **1932:** అంతరిక్ష శాస్త్రవేత్త ఉడుపి రామచంద్రరావు (యు ఆర్ రావు) జననం (మ.2017). (చిత్రంలో)
- **1985:** భారత్ పాకిస్తాన్‌ను ఓడించి ప్రపంచ క్రికెట్ చాంపియన్ ట్రోఫీ గెలిచింది.
- **1997:** పాతకాలపు తెలుగు సినిమా గాయనీమణి స్వర్ణలత మరణం (జ.1928).


భద్రతా దళ దినోత్సవం


అలెగ్జాండర్ గ్రాహంబెల్



నిడుముక్కల సుబ్బారావు


హేరియట్ టబ్‌మన్


స్వర్ణలత


ఉడుపి రామచంద్రరావు


క్రికెట్


స్వర్ణలత

# 'రాజాసాబ్'లో నాది ఆ పాత్ర కాదు.. క్లారిటీ ఇచ్చిన నిధి అగర్వాల్

'హరి హర వీరమల్లు', 'రాజాసాబ్ల గురించి తాజా ఇంటర్వ్యూలో మాట్లాడారు నిధి అగర్వాల్. రాజాసాబ్లో పాత్రపై వస్తోన్న వార్తలపై ఆమె స్పందించారు.



ఇద్దరు అగ్ర హీరోల సినిమాల్లో నటిస్తూ ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమయ్యారు నటి నిధి అగర్వాల్. టాలీవుడ్ స్టార్ హీరోలు పవన్ కల్యాణ్, ప్రభాస్ ల సరసన భారీ ప్రాజెక్టతో అందరి దృష్టిని ఆకర్షిస్తున్నారు. తాజాగా ఆమె ఓ ఆంగ్ల మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో 'రాజాసాబ్లో తన పాత్ర గురించి వివరించారు. అలాగే పవన్తో కలిసి నటించడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. 'హరి హర వీరమల్లు' పీరియాడిక్ యాక్షన్ డ్రామాగా రానుంది. ఈ సినిమా కోసం "ఇండస్ట్రీకి రావడం కోసమే మోడలింగ్ రంగంలోకి వెళ్లాను. సినీ నేపథ్యం లేకపోవడంతో మోడలింగ్ ద్వారా ఇండస్ట్రీకి వచ్చాను. ప్రస్తుతం టాలీవుడ్లో చేస్తోన్న రెండూ భారీ ప్రాజెక్ట్. పవన్ కల్యాణ్ నేను రెండున్నర నెలలు గుర్రపుస్వారీ నేర్చుకున్నాను. భరతనాట్యం, కథక్లోనూ శిక్షణ తీసుకున్నాను. పవన్తో కలిసి నటించడం ఎప్పటికీ మర్చిపోలేని అనుభవం. ఆయన గొప్ప మేధావి. సాహిత్యంపై పట్టు ఉంది. ఆయన ధైర్యాన్ని అభినందించాలి. డిప్యూటీ సీఎం కాకముందు నుంచే ఈ సినిమా షూటింగ్ ప్రారంభమైంది. ఆ తర్వాత ఆయన ఎన్నికల సమయంలో బిజీగా ఉండడంతో కొన్ని రోజులు చిత్రీకరణ వాయిదా వేశాం. డిప్యూటీ సీఎం అయ్యాక మళ్లీ షూటింగ్లో పాల్గొన్నారు. అప్పటికీ, ఇప్పటికీ అలానే ఉన్నారు. కొంచెం కూడా మార్పులేదు" అన్నారు. ఇక ప్రభాస్ 'రాజా సాబ్' గురించి మాట్లాడుతూ.. "హారర్ కామెడీ నేపథ్యంలో రానున్న ఈ చిత్రంలో నేను దెయ్యం పాత్ర పోషించడం లేదని స్పష్టం చేస్తున్నాను. వినోదాత్మకంగా సాగే ఈ సినిమాలో నా పాత్ర అందరినీ ఆశ్చర్యపరిచేలా ఉంటుంది. ప్రభాస్ ఎప్పుడూ నవ్విస్తూ ఉంటారు. సెట్లో అందరితో సరదాగా ఉంటారు" అని చెప్పారు.

రిపబ్లిక్ సినిమా CINEMA

# శ్రీదేవి చివరి చిత్రం సీక్వెల్లో ఖుషీ: బోనీకపూర్

ఎన్నో అద్భుతమైన చిత్రాలతో కోట్లాది మంది అభిమానులను సొంతం చేసుకున్నారు నటి శ్రీదేవి. ఆమె చివరి చిత్రం సీక్వెల్లో ఖుషీ నటించనున్నారు.



దివంగత నటి శ్రీదేవి చిన్న కుమార్తెగా ఇండస్ట్రీకి పరిచయమయ్యారు ఖుషీ కపూర్. తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇప్పుడామె తన తల్లి చివరి చిత్రం సీక్వెల్లో నటించేందుకు సిద్ధమవుతున్నారు. ఐఫా వేడుకలో బోనీ కపూర్ ఈ విషయాన్ని వెల్లడించారు. ఎన్నో గొప్ప చిత్రాలతో అలరించారు నటి శ్రీదేవి. ఆమె చివరిసారిగా తెరపై కనిపించిన చిత్రం 'మామ్'. ఇప్పుడీ సినిమా సీక్వెల్ను ప్లాన్ చేసినట్లు బోనీ వివరించారు. ఐఫా వేడుకలో తన భార్య శ్రీదేవిని గుర్తుచేసుకున్నారు. తన కుమార్తెల గురించి మాట్లాడారు. వారిద్దరూ తమ తల్లి అడుగుజాడల్లోనే నడుసన్నారన్నారు. 'మామ్' సీక్వెల్ గురించి మాట్లాడుతూ.. "ఖుషీ ఇప్పటివరకూ నటించిన చిత్రాలన్నీ నేను చూశాను. 'ఆర్చీస్', 'లవ్ యాపా'ల్లో అద్భుతంగా నటించింది. ఆమెతో నేను త్వరలోనే సినిమా తీయనున్నాను. అది 'మామ్ 2' కావొచ్చు. ఖుషీ తన తల్లిని స్ఫూర్తిగా తీసుకొని ముందుకుసాగుతోంది. శ్రీదేవి నటించిన అన్ని భాషల్లోనూ స్టార్ గా ఎదిగారు. ఇప్పుడు జాన్వీ కపూర్, ఖుషీలు కూడా అలాంటి గుర్తింపు సాధించాలని నేను ఆశిస్తున్నాను" అని చెప్పారు. ఇక 'మామ్' విషయానికొస్తే.. రవి ఉద్యావర్ దర్శకత్వంలో 2017లో వచ్చిన ఈ సినిమాకు బోనీ కపూర్ నిర్మాతగా వ్యవహరించారు. హిందీతో పాటు తెలుగులోనూ విడుదలైన ఈ చిత్రం విజయాన్ని సొంతం చేసుకుంది. ఇందులో శ్రీదేవి నటనకు మరణానంతరం ఉత్తమ నటి అవార్డు వచ్చింది.

రిపబ్లిక్ స్పోర్ట్స్ SPORTS

# భారత్‌కు ఛాంపియన్స్ ట్రోఫీ.. రోహిత్కు అనుష్క విన్నింగ్ హగ్

అద్భుతమైన ఆటతో మైదానంలో మెరిపించిన మన ఆటగాళ్లు.. ఆట ముగిసిన తర్వాత కుటుంబాలతో సంబరాలు చేసుకున్నారు.



మూడోసారి ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీని గెలుచుకొని రికార్డు సృష్టించింది భారత్. ఆదివారం జరిగిన మ్యాచ్లో న్యూజిలాండ్పై భారత్ విజయం సాధించడంతో దేశవ్యాప్తంగా సంబరాలు మిన్నంటాయి. అటు మైదానంలోనూ మన ఆటగాళ్లు వారి కుటుంబసభ్యులతో కలిసి సంబరాలు చేసుకున్నారు. భారత జట్టును విజయవంతంగా ముందుకు తీసుకెళ్లినందుకు అనుష్కశర్మ రోహిత్క విన్నింగ్ హగ్ ఇచ్చింది. ఆప్యాయంగా హత్తుకొని అతడిని అభినందించింది. తన కుమార్తెను ముద్దు చేసోన్న రోహిత్ను అనుష్క పిలిచి అతడికి కంగ్రాట్స్ చెప్పింది. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్గా మారింది. ఇక ఫ్యాన్స్కు ఎంతో ఇష్టమైన కోహ్లి-అనుష్కల జంట మరోసారి అందరి దృష్టిని ఆకర్షించింది. మ్యాచ్ గెలిచిన వెంటనే స్టాండ్లో ఉన్న అనుష్క దగ్గరకు కోహ్లి పరిగెడుతూ వెళ్లాడు. ఎమోషనల్ హగ్ ఇచ్చాడు. ప్రస్తుతం ఈ ఫొటోలు కూడా సోషల్ మీడియాలో తెగ షేర్ అవుతున్నాయి. 'ఇది గెలుపు తెచ్చిన ఆనందం' అని ఒకరు కామెంట్ పెట్టగా.. 'ఇవి అపురూపమైన క్షణాలు' అంటూ మరో అభిమాని ఈ వీడియోను షేర్ చేశారు. వీరిద్దరితో పాటు మన ఆటగాళ్లు అందరూ కుటుంబాలతో కలిసి సంబరాలు చేసుకున్నారు. రవీంద్ర జడేజా తన భార్య, కుమార్తెతో కలిసి ఫొటోలకు పోజులిచ్చాడు. శుభ్మన్ గిల్ తండ్రి తన కుమారుడు ఐసీసీ ట్రోఫీని గెలుచుకున్నందుకు సంతోషం వ్యక్తంచేశారు.

## ఇంటి చిట్కాలు

# ఇంటి బాల్కనీలోనే మిరపచెట్లని పెంచండి, ఏం వేస్తే మిరపకాయలు ఎక్కువగా కాస్తాయంటే

పచ్చిమిర్చి.. ప్రతి కూరలో వేస్తుంటాం. వీటిని బయటి నుంచి వండుతుంటారు. అలా కాకుండా ఇంట్లోనే వీటిని ఈజీగా పెంచుకోవచ్చు.

చెట్లని పెంచాలంటే నేలపైనే పెంచాల్సిన అవసరం లేదు. ఇంట్లో కొన్ని పూల తొట్టిలు ఉన్నా సరే వాటిలో చక్కగా పెంచుకోవచ్చు. దీనికి కొన్ని టిప్స్ ఫాలో అయితే చాలు. దీంతో ఇంట్లోనే చక్కగా కెమికల్స్ వేయని చెట్లని పెంచుకోవచ్చు. అయితే, విత్తనాలు వేశాం.. చెట్లని పెంచామంటే కుదరదు. దీనికోసం కొన్ని చిట్కాలు ఫాలో అవ్వాలి. అవేంటో తెలుసుకోండి.

### సరైన విత్తనాలు ఎన్నుకోవడం



మిర్చి అనగానే అన్నీ ఒకేలా ఉండవు. ఒక్కో రకం ఒక్కో చోట పెరుగుతాయి. కాబట్టి, ఇంట్లోనే చిన్న స్థలంలో పెరిగేందుకు అనువైన వాటిని ఎంచుకోండి. కాయెన్నె, జలపినో, బర్డ్ ఐ అనే రకాలు ఇంట్లోనే బాల్కనీ గార్డెన్‌లో పెరిగే రకాలు. ఇలాంటి రకాలని మనం ఇంట్లోనే చిన్న స్థలంలోనే పెంచుకోవచ్చు. కాబట్టి మీరు విత్తనాలను ఎంచుకునేటప్పుడు ఈ రకాల్నే తీసుకొచ్చి ఇంట్లోనే పెంచండి.





### కంటెయినర్స్



చెట్ల రకాలను బట్టి వాటి వేర్లని బట్టి వేటికి ఎంత స్పేస్ కావాలో వాటినే తీసుకొచ్చి పెంచండి. సాధారణంగా ఓ తొట్టి వచ్చేసి 12 నుంచి 16 ఇంచుల లోతు, వెడల్పు అవసరం ఉంటుంది. అదే విధంగా, తేమ వెళ్లిపోయేందుకు వీలు కూడా ఉండాలి. అందుకోసం మీరు తొట్టిలకి అవసరమైనన్నీ రంధ్రాలను చేయండి. ప్లాస్టిక్, మట్టి, సిరామిక్ ఏ రకాల తొట్టిలను తీసుకున్నా వాటి నుంచి తేమ సరిగా ఉండేందుకు హెూల్స్ ఉండేలా చూసుకోండి.

### ఎండ తగిలేలా



మిరపచెట్లకి ఎండ అవసరం. కాబట్టి, ఎక్కడైతే రోజు మొత్తంలో 6 నుంచి 8 గంటల పాటు ఎండ తగులుతుందో ఆ ప్లేస్‌ని చూసి అక్కడ చెట్లని పెంచండి. బాల్కనీలో ఎక్కువగా ఎండ తగులుతుంది. కాబట్టి, ఇక్కడ చెట్లని పెంచడం మంచిది. అదే విధంగా, చెట్లు సరిగా పెరగాలంటే వాటికి సపోర్ట్ అనేది చాలా అవసరం. ముఖ్యంగా, అవి కాయలు కాసేటప్పుడు కాబట్టి. చెట్లని పెంచేటప్పుడు ఏదైనా కట్టె లేదా చెట్లు పెంచే స్టాండ్ సపోర్ట్ ఉంచండి. దీంతో వాటి కొమ్మలు విరిగిపోకుండా సపోర్ట్‌గా ఉంటాయి.

### మంచి మట్టి



చెట్లు పెరగడానికి మంచి మట్టి అవసరమవుతుంది. ఇందులో పోషకాలు ఉండేలా చూసుకోండి. దీనికోసం మీరే ఇంట్లోనే కంపోస్ట్‌ని తయారు చేయొచ్చు. అదే విదంగా, పర్లైట్ కూడా చాలా బాగా పనిచేస్తుంది. దీనిని వాడడం వల్ల వేర్ల దగ్గర నీరు నిల్చిపోకుండా హెల్ప్ చేస్తుంది. దీంతో వేర్లు కుళ్లిపోకుండా ఉంటాయి.

### తగినంత నీరు



చెట్లకి నీరు పోయడం చాలా ముఖ్యం. తేమగా ఉండాలి. అంతేకానీ, మొత్తం నీటిలోనే ఉండాలని కాదు. నీరు రెగ్యులర్‌గా పోయండి. ముఖ్యంగా వేడిగా ఉన్నప్పుడు. కానీ, నీటిలో మొత్తం మునిగిపోకుండా చూసుకోండి. సరిగ్గా నీరు పెట్టడం అంటే ఎలా అంటే పైన ఉన్న మట్టిని ముట్టుకున్నప్పుడు పొడిగా ఉంటే నీరు పెట్టాలి.

### ఎరువులు



మిరపకాయలు మంచిగా పెరగాలంటే మంచి ఎరువులు కావాలి. 2 నుంచి 3 వారాలకి ఓ సారైనా ఎరువులు వేయండి. దీనికోసం ఆర్గానిక్ కంపోస్ట్ కూడా వేయొచ్చు. అలా అని ఎక్కువగా కూడా వేయకూడదు. దీని వల్ల నైట్రోజన్ పెరిగి చెట్లకి కొన్ని మిరపకాయలే కాస్తాయి. మిరప చెట్లకి ఎక్కువగా పురుగు, కీటకాలు వంటివి పడతాయి. వీటి మీద ఓ కన్నేసి ఉంచండి. మీరు అలాంటి ఏవైనా పురుగు, కీటకాల్ని చూసినా నీటిని స్ప్రే చేసి ఆర్గానిక్ మందులు వేయండి. నీమ్ ఆయిల్ వంటివి వేయడం వల్ల పురుగుల వంటివి పట్టవు.

### కోత

ఒక్కసారి చెట్లు పెరిగాక వాటిని సరైన టైమ్‌లో కోయాలి. దీనికోసం అవి ఏ రంగులో ఉంటాయో అంటే ఒక్కో రకానికి ఒక్కో రంగులో వస్తాయి. అలా వచ్చినప్పుడు వీటిని పదునైన కత్తెరతో కట్ చేయాలి. చెట్టుకి కాస్త కొమ్మ ఉంచి ఆ తర్వాత వాటిని కట్ చేయండి. అదే విధంగా, అప్పుడప్పుడు చెట్లని కత్తిరించడం కూడా చాలా ముఖ్యం. ఎండిపోయిన ఆకులు, పసుపు రంగులోకి మారిన ఆకుల్ని మనం తీసివేస్తే చెట్లు గుబురుగా చక్కగా పెరుగుతాయి. ఎక్కడైనా ఆకులు పసుపు రంగులోకి మారినవి ఉంటే వాటిని తీసేయడం మంచిది.